




తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
ఆంధ్రప్రదేశ్



B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com

సబ్ ఎడిటర్లు కావలెను.

ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డెస్క్ జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.

ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజీనేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్ ఫ్రం హోమ్ కల్పించబడును.
సంప్రదించుటకు : 7702866885, 9059324231



సంపుటి-4 సంచిక-334 | హైదరాబాద్ | సంపాదకులు బి. అనిల్ కుమార్ | సోమవారం 10, మార్చి 2025 | హైదరాబాద్ పేజీ:16 వెల రూ. 6/-


# నమ్మించి మోసం..
# కూటమి ప్రభుత్వంపై దేవినేని ఫైర్



**అక్షర విజేత, హైదరాబాద్:**

అధికారం కోసం ఇష్టా రీతిన హామీలు ఇచ్చి, రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టి నమ్మించి అధికారంలోకి వచ్చాక కూటమి ప్రభుత్వం మోసం చేసిందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు, తూర్పు నియోజకవర్గ ఇన్చార్జి దేవినేని అవినాష్ ఆరోపించారు. అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలు గడుస్తున్నప్పటికీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వకుండా తాత్సారం చేస్తూ వారి జీవితాలతో చలగాటమాడుతున్నారని విమర్శించారు. జగన్ హయాంలోనే ఉన్నత విద్య, విద్యా పథకాలు పక్కాగా అమలు అయ్యాయన్న ఆయన తక్షణమే ఫీజులు రియంబర్స్మెంట్ నిధులు విడిచి విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మార్చి 12వ తేదీన ఫీజు పోరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. విజయవాడలోని గుణదల లో ఉన్న జిల్లా పార్టీ కార్యాలయంలో ఆదివారం పలు నియోజకవర్గ ఇన్చార్జీలు, ముఖ్య నేతలతో కలిసి ఆయన ఫీజు పోరు పోస్టర్ ను ఆవిష్కరించారు.

-మిగతా 2లో

# ట్రంప్ క్యాబినెట్ మీటింగ్‌లో రభస




## మస్క్, రూబియోల మధ్య గొడవ వార్తా సంస్థల కథనాలు వెల్లడి

**అక్షర విజేత,వాషింగ్టన్ :**

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సమక్షంలో నిర్వహించిన క్యాబినెట్ మీటింగ్‌లో రసాభాసా చోటు చేసుకున్నట్టు తెలుస్తున్నది. ఆ దేశ విదేశాంగ మంత్రి మార్కో రూబియో, ప్రపంచంలోనే అత్యంత సంపన్నుడైన ఎలాన్ మస్క్‌లు గొడవ పడినట్టుగా

-మిగతా 2లో

# సొరంగంలో ముగ్గురు కార్మికుల ఆనవాళ్లు

- గుర్తించిన క్యాడవర్ డాగ్స్
- నేటి నుంచి రోబోలను దింపనున్న ప్రభుత్వం
- నీటి ఊట పెరగడంతో పూర్తి స్థాయిలో పసిగట్టని డాగ్స్
- ఇది ఒక జాతీయ విపత్తు

**ఎడిటర్ డా॥.అనిల్ కుమార్**

ఎస్ఎల్‌బీసీ సొరంగంలో మూడు చోట్ల క్యాడవర్ డాగ్స్ కార్మికుల ఆనవాళ్లను గుర్తించాయి. ఆ ప్రాంతాల్లో తవ్వేందుకు రెస్క్యూ బృందాలు లోపలికి వెళ్లాయి. ఈ ప్రమాదం ఒక జాతీయ విపత్తు అని, కార్మికులను వెలికితీయడానికి, సహాయక చర్యల్లో ప్రపంచంలోని అత్యుత్తమ సాంకేతికతను వినియోగిస్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. అయితే, జీపీఆర్ స్కాన్, కేరళ డాగ్స్‌ను రంగంలోకి దింపినా ఉబికి వస్తున్న నీటి ఊట వల్ల సహాయక చర్యలు ముందుకు సాగడం లేదు. చివరి 50 మీటర్ల నిడివి పూర్తి ప్రమాదకరంగా మారింది. టన్నెల్ పై భాగం నెర్రెలు బారి కూలడానికి సిద్ధంగా ఉంది. అందుకే టన్నెల్‌లో పని చేయాలంటే ప్రమాదం కొని తెచ్చుకున్నట్టేనని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

-మిగతా 2లో






పెరుగుతున్న ఎండలు.. ఇబ్బంది పడుతున్న ప్రజలు..
38 డిగ్రీలకు చేరుకుంటున్న ఉష్ణోగ్రతలు..

వివరాలు 2లో..

## ముందే ప్రతాపాన్ని చూపుతున్న భానుడు..

ముందుగానే భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. ఫలితంగా రోజురోజుకి ఎండల తీవ్రత పెరిగిపోతుంది. మార్చ్ మాసం మొదట్లోనే ఎండల తీవ్రత పెరిగిపోవడంతో సామాన్య ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఏప్రిల్, మే, మాసాల్లో ఉండవలసిన ఎండలు ప్రస్తుతం మార్చ్ మాసంలోనే భానుడు తన భగ భగలతో ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్నాడు. ప్రస్తుతం అనేక ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 38 డిగ్రీలకు చేరుకుంటున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఫలితంగా సామాన్యులు, కూలీలు, వయోవృద్ధులు బయటకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. ఇటీవల కాలంలో వాతావరణం లో వస్తున్న భిన్నమైన మార్పుల కారణంగా వాతావరణంలో అనేక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఒకపక్క చలి, మరోపక్క మంచు, మరో ప్రక్క ఎండల తీవ్రత పెరిగిపోతున్న పరిస్థితుల కారణంగా అనేక అనారోగ్య సమస్యలు ఏర్పడుతున్నాయి. ఫలితంగా ప్రజలు విభిన్నమైన జబ్బులతో బాధపడుతున్నారు.

**ఎడిటర్ డా॥.అనిల్ కుమార్**



# టీమిండియా నాలుగో వికెట్ డౌన్

**అక్షర విజేతదుబాయ్**

ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ ఫైట్ లో.. కివీస్ నిర్దేశించిన 252 పరుగుల ఛేదనలో టీమిండియా నాలుగో వికెట్ కోల్పోయింది. కివీస్ బౌలర్లను ధీటుగా ఎదుర్కొంటూ కీలక ఇన్నింగ్స్ ఆడుతున్న శ్రేయస్ అయ్యార్ (48) పరుగులకు ఔటయ్యాడు.

38.4వ ఓవర్లో కెప్టెన్ సాంట్నర్ వేసిన బంతికి రచిన్ రవీంద్ర చేతికి చిక్కాడు శ్రేయస్. ప్రస్తుతం క్రీజులో అక్షర్ పటేల్ (22) - కేఎల్ రాహుల్ ఉన్నారు. 38 ఓవర్లకు టీమిండియా స్కోర్ 183/4భారత్ విజయానికి 67 బంతుల్లో 68 పురుగులు కావాల్సి ఉంది.

# ఇచ్చిన ప్రతిహామీ నెరవేర్చే దిశగా కూటమి ప్రభుత్వం పాలన

వివరాలు 4లో..

# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం



**అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో (తాడేపల్లిగూడెం)**

మహిళా సాధికారతకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తాడేపల్లిగూడెం శాసన సభ్యులు ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. స్త్రీ లేనిదే మానవ మనుగడ లేదని పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాలలోనూ దూసుకు వెళు న్నారన్నారు. పిల్లల భవిష్యత్తు ను తీర్చిదిద్దాలన్న వారిని సమాజానికి ఉపయోగపడే పౌరులుగా తయారు

-మిగతా 2లో



# పట్టాలు తప్పిన గూడ్స్ రైలు..

**అక్షర విజేత,నంద్యాల**

జిల్లా కేంద్రమైన నంద్యాల నుంచి గుంటూరుకు వెళ్లే గూడ్స్ రైలు ఆదివారం మధ్యాహ్నం 12:30 గంటలకు గూడ్స్ రైలు పట్టాలు తప్పింది. గాజులపల్లె రైల్వే స్టేషన్ వద్ద గూడ్స్ రైలు పట్టాలు తప్పింది. రైళ్ల రాకపోకలను నిలిపి వేశారు. నంద్యాల నుంచి గిద్దలూరు

-మిగతా 2లో



వివరాలు 2లో..

# ఊహించని నేతలకు చంద్రబాబు ఎమ్మెల్సీ టికెట్స్

# నమ్మించి మోసం.. కూటమి ప్రభుత్వంపై దేవినేని ఫైర్

ఈ సందర్భంగా దేవినేని అవినాష్ మాట్లాడుతూ విద్యార్థులకు అండగా ఉండాలని ఫీజు పోరు యువత పోరు కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. విద్యార్థుల జీవితాలను కూటమి ప్రభుత్వం నాశనం చేసిందన్న ఆయన నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తామని నమ్మించి మోసం చేశారన్నారు. జగన్ తెచ్చిన పథకాలు అమలు చేసి ప్రజలకు మంచి చేయాలని డిమాండ్ చేసారు.

రాష్ట్ర ప్రభుత్వం కళ్లు తెరిపించే విధంగా గ్రామం పట్టణం పల్లె వీధివాడ అని తేడా లేకుండా అన్ని ప్రాంతాలలో ఫీజు పోరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఉద్యమంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్ రావు మాట్లాడుతూ వైఎస్ఆర్, జగన్ హయంలో పేద ప్రజలు ధీమాగా ఉండేవారని, చదువు విషయంలో ఎప్పుడు బెంగ పడేవారు కాదన్నారు. జగన్ మంచి చేస్తారనే నమ్మకం వారిలో ఉండేదన్నారు. విద్యను పూర్తిగా వ్యాపారంగా మార్చిన కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు. తప్పులు బయటపడతాయని వైసిపి కి ప్రతిపక్ష హోదా ఇవ్వటం లేదన్నారు. అన్ని వర్గాలను మోసం చేస్తూ తప్పు మీద తప్పు చేస్తున్న కూటమి ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు.

జగ్గయ్యపేట నియోజకవర్గం ఇంచార్జ్ తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ నిత్యం ప్రజల పక్షానే ఉంటూ కూటమి ప్రభుత్వం కి వ్యతిరేకంగా ఉద్యమ బాట కొనసాగిస్తాం అన్నారు. అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలు గడుస్తున్న పథకాలు అమలు చేయడం లేదన్న అయన కూటమి నేతలు చేతకాక విమర్శలు చేస్తున్నారని పేర్కొన్నారు.

ఫైబర్ నెట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్గౌతం రెడ్డి మాట్లాడుతూ విద్య వ్యవస్థను కూటమి ప్రభుత్వం నాశనం చేసిందన్న ఆయన, ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవస్థలన్నీ కుప్ప కుళాయన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ రాయన భాగ్యలక్ష్మి, పశ్చిమ నియోజకవర్గం సీనియర్ నేత షేక్ ఆసిఫ్, పోతీన మహేష్,రవిచంద్ర ఇతర నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మార్చిలోనే మంటలు..!



**మొదటిపేజీ తరువాయి...** దీని ప్రభావం పంట పొలాల పై కూడా చూపెడుతున్న కారణంగా అనేక చీడపీడలు పంట పొలాలకు సోకుతున్నాయి .ఫలితంగా రైతులు కూడా నష్టపోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. మార్చి మాసం చివర్లో ఏప్రిల్, మే, మాసాలలో ఉష్ణోగ్రతలు ఏ స్థాయికి చేరుకుంటాయోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే అనేక పట్టణాలలో మధ్యాహ్నం ప్రజలు బయటకు రావాలంటేనే భయపడుతున్న పరిస్థితులు ఉన్నాయి. చిరు వ్యాపారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు.

**అనేక ప్రాంతాల్లో మంచినీటి ఎద్దడి..**

ఎండల తీవ్రత రోజు రోజుకి పెరిగిపోతున్న కారణంగా అనేక ప్రాంతాల్లో మంచినీటి ఎద్దడి కనిపిస్తున్న పరిస్థితిలో ఉన్నాయి. ఫిబ్రవరి మాసంలోని అనేక గ్రామాల్లో మంచినీటి ఎద్దడి ఏర్పడుతున్న నేపథ్యంలో మార్చి, ఏప్రిల్ ,మే మాసాలలో పరిస్థితులు ఏ విధంగా ఉంటాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. జలాశయాలలో కూడా నీటిమట్టాలు త్వర త్వరగా తగ్గిపోతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి .అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

**కూల్ డ్రింక్ షాపులకు పెరుగుతున్న గిరాకి..**

ఎండలు తీవ్రత పెరిగిపోతున్న నేపథ్యంలో కూల్ డ్రింక్ దుకాణాలు, పండ్ల రసాలు అమ్మే దుకాణాలకు మంచి గిరాకీ పెరిగింది. వివిధ పనుల నిమిత్తం పట్టణ ప్రాంతాలకు వచ్చేవారు పగటి సమయంలో ఎండ తీవ్రత తట్టుకోలేక కూల్ డ్రింక్ షాపుల వద్ద క్యూ కడుతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి.

# పట్టాలు తప్పిన గూడ్స్ రైలు..

వెళ్లే మార్గమధ్యంలో ఉన్న గాజులపల్లె ఆర్ ఎస్ స్టేషన్ వద్ద ఈ సంఘటన జరిగింది.అధికారులు సంఘటన స్థలానికి వచ్చి పరిశీలిస్తున్న రు. నూతన మిషన్ల ఏర్పాటుతో పట్టాలు తప్పిన గూడ్స్ రైలును యధాలాపంగా పట్టాలపై ఉంచేందుకు క్రేన్ల సహాయంతో అధికారులు సాంకేతిక పరిజ్ఞానంతో ప్రయత్నం చేస్తున్నారు. సిమెంటు లోడ్ తో వెళ్తున్న ఈ గూడ్స్ రైలు పట్టాలు తప్పింది.

# ఊహించని నేతలకు చంద్రబాబు ఎమ్మెల్సీ టికెట్స్

అక్షర విజేత,వెలగపూడి

ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల పేర్లను టీడీపీ అధిష్టానం ఖరారు చేసింది. కావలి గ్రీష్మ, బీద రవిచంద్ర, బీటీ నాయుడుకు ఎమ్మెల్సీ టికెట్లు కేటాయించింది..5 స్థానాలకు గాను ఇప్పటికే ఒకటి జనసేనకు ఇవ్వగా, మరొకటి బీజేపీకి కేటాయించనుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ మాజీ స్పీకర్ ప్రతిభా భారతి కుమార్తె కావలి గ్రీష్మ.సామాజిక వర్గాల వారీగా ముగ్గురు నాయకులకు అవకాశం కల్పించింది. ఎస్సీ మాల సామాజిక వర్గం నాయకురాలు, మాజీ స్పీకర్ ప్రతిభా భారతి కుమార్తె కావలి గీష్మ కాగా, యాదవ సామాజిక వర్గానికి చెందిన నేత బీద రవిచంద్రతో పాటు బోయ సామాజిక వర్గానికి చెందిన నాయకుడు బీటీ నాయుడును తమ అభ్యర్థులుగా టీడీపీ అధిష్టానం వెల్లడించింది.

# ట్రంప్ క్యాబినెట్ మీటింగ్‌లో రభస

సమాచారం. ఈ మేరకు పలు వార్తా సంస్థలు కథనాలు వెల్లడిస్తున్నాయి. ఈ కథనాల ప్రకారం.. అమెరికాలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియన్సీ(డోజ్) శాఖను ట్రంప్ ఏర్పాటుచేసిన సంగతి తెలిసిందే. ఈ శాఖ వృథా ఖర్చులను తగ్గించేందుకు, ప్రభుత్వ వ్యవస్థలో సమూల మార్పులే లక్ష్యంగా భారీగా ఉద్యోగులను తొలగిస్తుంది. దీనిపై సర్వత్రా పెద్దఎత్తున విమర్శలు వెల్లువెత్తుతున్న విషయం విదితమే.ఈ విమర్శలపై చర్చించేందుకు ట్రంప్ అధ్యక్షతన క్యాబినెట్ సమావేశం జరిగింది. అందులో డోజ్ బాధ్యతలు నిర్వహిస్తున్న మస్క్, విదేశాంగ మంత్రి రూబియోలు పాల్గొన్నారు. ఆ సమయంలో మస్క్ మాట్లాడుతూ.. రూబియో ఎవరినీ ఉద్యోగాల నుంచి తొలగించలేదనీ, తాను మాత్రం పనిచేయని వారిని తొలగిస్తున్నానని చెప్పారు. దీనిపై రూబియో స్పందించారు. ”ఇప్పటికే 1500 మంది ఉద్యోగులు ముందే పదవీ విరమణ చేశారు. నేను తొలగించాలంటే వారిని మళ్లీ విధుల్లోకి తీసుకొని తొలగించాల్సి వస్తుంది” అని వ్యంగ్యంగా సమాధానమిచ్చినట్టు తెలుస్తున్నది.

**అలా జరగలేదు : ట్రంప్**

ఈ కథనాలపై ఓవల్ ఆఫీసులో జరిగిన విలేకరుల సమావేశంలో ట్రంప్ స్పందించారు. ఘర్షణ లాంటిది ఏమీ లేదని ఆయన అన్నారు. తాను అక్కడే ఉన్నాననీ, మస్క్ రూబియోతో కలిసిపోయాడని ట్రంప్ చెప్పారు. అమెరికాలో ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ వ్యయాలను కట్టడి చేయటంపై దృష్టిని పెట్టారు. ఇందుకోసం డోజ్‌ను ఏర్పాటు చేశారు. డోజ్ బాధ్యతలను మస్క్‌కు అప్పగించారు. ఇందులోభాగంగా వేల మంది ఫెడరల్, ఇతర ప్రభుత్వ ఉద్యోగులను తొలగించేందుకు మస్క్ సిఫారసు చేస్తున్నారు. అయితే, మస్క్ నిర్ణయాలపై విమర్శలు వెల్లువెత్తాయి. పలువురు నిపుణులు, డెమోక్రాట్లు మస్క్ చర్యలు సరైనవి కావని విమర్శలు గుప్పిస్తున్నారు. ట్రంప్ మాత్రం వాటిని ఖండిస్తూ వస్తున్నారు. మస్క్ చర్యలను సమర్థిస్తున్నారు.

# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం







చేయాలన్న మహిళకే సాధ్యమన్నారు. ఇంటి బాధ్యతను ఉద్యోగ బాధ్యతను రెండింటికి కూడా న్యాయం చేయగలిగే శక్తి స్త్రీ ఉందన్నారు. ఎక్కడైతే మహిళలు పూజింపబడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారన్నారు. నియోజవర్గ అభివృద్ధి కోసం తాను కృషి చేస్తున్నానని మీడియాతో పాటు ప్రతి ఒక్కరూ తనకు సహకరించాలని కోరారు. తాడేపల్లిగూడెం ఆర్డిఓ ఖాతీర్ కౌశర్ భానో మాట్లాడుతూ ప్రతి మహిళా విద్యావంతురాలై తన కాళ్ళ మీద తాను నిలబడి ఆర్థికంగా ఎదగాలన్నారు. తాను ఈ స్థాయిలో ఉండటానికి తన తల్లిదండ్రులతో పాటు భర్త కూడా కారణం అన్నారు. మహిళలు ఏ నిర్ణయం తీసుకున్న ఒకటి రెండుసార్లు ఆలోచించుకోవాలని




సూచించారు. కొన్ని సందర్భాల్లో అపజయాలను కూడా విజయాలుగా మార్చుకుని ముందుకు సాగాలన్నారు.

ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ స్వరాజ్ లక్ష్మి మాట్లాడుతూ ప్రతి స్త్రీకి జీవితంలో తండ్రిగా అన్నగా తమ్ముడిగా భర్తగా మగవారి ప్రోత్సాహం ఉంటుందన్నారు. మహిళలు తమలో అంతర్లీనంగా ఉన్న శక్తిని వెలికి తీసి సమాజ అభివృద్ధికి సహకరించాలన్నారు. సమావేశంలో ప్రముఖ వైద్యులు శోభారాణి, ప్రభుత్వ ఆసుపత్రి సూపర్నెంట్ సుజాత పాల్, పెంటపాడు ఇన్చార్జ్ ఎమ్మార్వో సీతారత్నం, ఎమ్మార్వో సునీల్ కుమార్, ఎంపీడీవో మల్లాది విశ్వనాథ్, జనసేన నాయకులు వర్తన్పల్లి కాశి, అడబాల నారాయణమూర్తి, పుల్లా బాబి, మైలవరపు రాజేంద్రప్రసాద్, నీలపాల దినేష్, బొలిశెట్టి రాజేష్ పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మహిళా అధికారులను, జనసేన వీర మహిళలను సత్కరించారు..

# సొరంగంలో ముగ్గురు కార్మికుల ఆనవాళ్లు




కార్మికులను గుర్తించడానికి ఆదివారం నుంచి రోబోలను దించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. సొరంగంలో కేరళ క్యాడవర్ డాగ్స్ ముగ్గురు కార్మికుల ఆనవాళ్లు గుర్తించినట్టు అధికారులు చెప్పారు. పూర్తి స్థాయిలో సమీక్ష నిర్వహించడానికి ఈనెల 11న సీఎంతో సమీక్ష నిర్వహిస్తామని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. శనివారం ఉదయం అచ్చంపేట ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణతో కలిసి మంత్రి ఉత్తమ్ ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌ను సందర్శించారు. వివిధ రంగాల నుంచి పనిచేస్తున్న రెస్క్యూ బృందాల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. సొరంగంలో సహాయక చర్యల పురోభివృద్ధిపై రాష్ట్ర డిజాస్టర్ మేనేజ్‌మెంట్ కార్యదర్శి అరవింద్ కుమార్, ఆర్మీ కమాండెంట్ పరిక్షిత్ మెహ్రా మంత్రికి వివరించారు. ఎన్‌జి.ఆర్.ఐ జియోగ్రాఫికల్ సర్వే ఆఫ్ ఇండియా, క్యాడవర్ డాగ్ బృందం, ర్యాట్ మైనర్స్, రోబోటిక్ రంగాల నిపుణులతో చర్చించి సహాయక చర్యలపై సలహాలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సొరంగం లోపల సరిగ్గా ఆక్సిజన్ స్థాయి లేకపోవడం, నీరు అధికంగా ఊరటం, టీబీఎం యంత్రం రాళ్లు, మట్టితో కూరుకుపోయి ఇబ్బందులు ఉన్నప్పటికీ సహాయక చర్యలు కొనసాగించేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. త్వరగా కార్మికులను గుర్తించేందుకు ప్రపంచంలోని అత్యుత్తమ సాంకేతికతను వినియోగించుకోవాలని సూచించారు. రెస్క్యూ సిబ్బందికి కూడా ప్రమాదం పొంచి ఉన్నందున అన్వి రోబోటిక్ నిపుణులతో సహాయక చర్యలు చేపట్టేందుకు రూ.4 కోట్లు ఖర్చు చేయనున్నట్టు వెల్లడించారు. రోబోలను వెంటనే రంగంలోకి దింపాలని మంత్రి అధికారులను ఆదేశించారు. సహాయక చర్యలో అహర్నిశలూ కష్టపడి పనిచేస్తున్న అధికారులు, నిపుణులు, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, ఆర్మీ డోగ్రా రెజిమెంట్ కమాండెంట్ పరిక్షీత్ మెహ్రా, మిలటరీ ఇంజినీర్ వికాస్ సింగ్, ఎన్‌డిఆర్‌ఎఫ్ ప్రసన్న కుమార్, ఎస్‌డిఆర్‌ఎఫ్ కమాండెంట్ ప్రభాకర్, సింగరేణి, రైల్వే, ఎన్‌జిఆర్‌ఐ, హైడ్రా తదితర రంగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**పొంచి ఉన్న ప్రమాదం**

సొరంగంలో ప్రమాదం పొంచి ఉంది. అంతర్జాతీయ సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడినా 15 రోజులుగా కార్మికులను గుర్తించలేదు. జీపీఆర్ స్కాన్ ద్వారా కార్మికుల ఆచూకీ తెలుస్తుందని భావించారు. అయితే, జీపీఆర్ గుర్తించిన దగ్గర ఇనుప రాడ్లు ఉన్నట్టు తేలింది. ఆ తర్వాత కేరళ క్యాడవర్ డాగ్స్‌ను సొరంగంలోకి పంపి రెండ్రోజులుగా కార్మికుల ఆచూకీ కోసం గాలించారు. ఊట రాళ్లు పడుతుండటంతో కార్మికులకు ప్రమాదం పొంచి వుందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అందుకే నేటి నుంచి రాష్ట్ర ప్రభుత్వం రోబోలను రంగంలోకి దింపనుంది.

# కాఫీ కొనుగోలులో దోపిడీ

**కాస్త ధర పెంచి తూకంలో**
**-తరుగు పేరుతో భారీ మోసం**
**జీసీసీ నామమాత్రపు పాత్ర**
**గిరి రైతులకు ప్రభుత్వ ప్రోత్సాహం కరువు**



అక్షర విజేత,అమరావతి

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఏజెన్సీలో కాఫీ పంట కొనుగోలులో ప్రయివేటు వ్యాపారులదే హవా.ప్రభుత్వ ప్రోత్సాహం కరువవడంతో గిరిజన రైతులను దోపిడీ చేస్తున్నారు. గిరిజన సహకార సంస్థ (జిసిసి) ప్రకటించిన ధర కంటే దళారులు కాస్త ధర పెంచినా తూకంలోనూ, తరుగు పేరుతోనూ భారీగా మోసానికి పాల్పడుతున్నారు. దీంతో, గిరిజన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. గిరిజన గ్రామాల్లో ఎవరు ఏ ధరకు కాఫీ కొంటున్నారో చెప్పే మనుషులను స్థానికంగా దళారులు ఏర్పాటు చేసుకున్నారు. ఆ ధరకు కొంత పెంచి కాఫీ గింజలను కొనుగోలు చేస్తున్న వీరు ఎలక్ట్రానిక్ కాటాలో రైతులు పసిగట్టలేని మోసాలకు పాల్పడుతున్నారు. కిలో పార్చుమెంట్ కాఫీకి జిసిసి రూ.400 చెల్లిస్తుండగా, వ్యాపారులు రూ.20, రూ.30 పెంచి ఇస్తున్నారు. అదే సమయంలో ఎలక్ట్రానిక్ కాటాలో కాఫీ పరిమాణాన్ని బట్టి కనీసం ఐదు కేజీలు తక్కువ చూపేలా రిమోట్ ద్వారా ఆపరేట్ చేస్తున్నారు. ఒక తూకంలో ఐదు కేజీలకు రెండు వేల రూపాయలకుపైగా గిరిజనులు నష్టపోతున్నారు. తరుగు పేరిట మరో విధమైన దోపిడీ కొనసాగుతోంది. 70 నుంచి 80 కిలోల కాఫీ గింజల బస్తాపై తరుగు కింద 2 నుంచి 3 కిలోలను ప్రయివేటు వ్యాపారులు తీసేస్తున్నారు. ఆ రకంగా పది బస్తాలు పండించే రైతుకు సగటున 30 కిలోల తరుగుపోతోంది. ఆ లెక్కన రూ.12 వేలు నష్టతున్నారు.

ఈ ఏడాది ఏం జరుగుతోంది?

అంతర్జాతీయ మార్కెట్ డిమాండ్‌ను పరిగణనలోకి తీసుకొని 2023-24 కంటే 2024-25లో కాఫీ కొనుగోలు ధరను జిసిసి పెంచి చెల్లిస్తోంది. జిసిసి ధర ప్రకటించకముందే దళారులు రంగంలోకి దిగి తక్కువ ధరకు రైతుల నుంచి కాఫీ కొన్నారు. జిసిసి ధర గతం కంటే పెంచడంతో దళారులు కూడా కొంత పెంచి కొనుగోలు చేయడం ప్రారంభించారు. అయితే, పెంచిన ధర కంటే తూకంలో మోసం ద్వారా ఎక్కువ లాభం పొందుతున్నారు. అల్లూరి జిల్లా పాడేరు డివిజన్‌లోని 11 ఏజెన్సీ మండలాల్లో 2,46,139 మంది రైతులు 2,58,021 ఎకరాల్లో కాఫీ పండిస్తున్నారు. ఏడాదికి 16 వేల మెట్రిక్ టన్నులకుపైగా దిగుబడి వస్తున్నప్పటికీ జిసిసి కొనుగోలు వెయ్యి మెట్రిక్ టన్నులు దాటడం లేదు. పార్చుమెంట్ రకానికి పది శాతం, చెర్రీ రకానికి 10.5 శాతం తేమ మించకూడదని కొర్రీలు పెడుతుండడమూ ప్రయివేటు వైపు రైతులు వెళ్లేందుకు ఆస్కారమిస్తోంది.

ఏజెన్సీ కాఫీకి గిరాకీ ఉన్నప్పటికీ..

ప్రకృతి ప్రతికూలతలతో వియత్నాం, బ్రెజిల్‌లో కాఫీ దిగుబడి తగ్గడంతో మన ఏజెన్సీ కాఫీకి మంచి గిరాకీ ఏర్పడింది. అంతర్జాతీయ మార్కెట్ డిమాండ్ ఆధారంగా 2024-25 (ఈ ఏడాది) కిలో అరాబికా పార్చుమెంట్ కాఫీకి రూ.400, అరాబికా చెర్రీ రకపు కాఫీకి రూ.250, రొబస్తా చెర్రీకి రూ.160 చొప్పున జిసిసి ధర నిర్ణయించింది. 2023-24 (గతేడాది)లో కిలో పార్చుమెంట్ కాఫీకి రూ.280, చెర్రీకి రూ.145, రొబస్తాకు రూ.70 చొప్పున చెల్లించింది. గతేడాది 565.90 మెట్రిక్ టన్నుల కాఫీని జిసిసి కొనుగోలు చేసింది. ఈ ఏడాది వెయ్యి మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయవచ్చని జిసిసి అంచనా వేసింది. ఈ క్రమంలో 2024 డిసెంబరు చివరి వారం నుంచి కొనుగోలు ప్రారంభించి ఈ ఏడాది మార్చి ఐదు నాటికి 542.754 మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు చేసింది. 2022-23లో 996 మెట్రిక్ టన్నుల కాఫీని కొనుగోలు చేసింది. ప్రైవేట్ బ్యాపారుల దోపిడీ నుంచి గిరిజన కాఫీ రైతులను ఆదుకోవడం, జిసిసి కొనుగోళ్లు పెంచడం, అంతర్జాతీయ మార్కెట్ ధరలను బట్టి వాటిని పెంచడమూ అవసరం.

# ఘనంగా మహిళా దినోత్సవం





అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో (తాడేపల్లిగూడెం)

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని తాడేపల్లి గూడెం నియోజకవర్గం లో శనివారం ఘనంగా నిర్వహించారు. శశి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి సైట్ సెక్రటరీ కరెస్పాండెంట్ మేకా క్రాంతి సుధ ముఖ్యఅతిథిగా వావ్ బై సిద్దు సోమ సహా వ్యవస్థాపకురాలు అంబటి భార్గవి హాజరయ్యా రు. సమాజంలో మహిళ ల పాత్ర గురించి వారు మాట్లాడారు. విద్యార్థులు మహిళా శక్తిని ప్రతిబింబించేలా చేసిన ప్రదర్శనలో అలరించాయి. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మహమ్మద్ ఇస్మాయిల్, ఉలసాధికారత కోఆర్డినేటర్ డాక్టర్ పి రామకృష్ణ వేణి డాక్టర్ ప్రవీణ అధ్యాపకులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

మండల పరిషత్ కార్యాలయంలో... తాడేపల్లిగూడెం మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఎంపీపీ శేషులత మహిళా ఉద్యోగులు కేక్ కట్ చేశారు.

ఎయిర్ స్ట్రి ప్ వాకర్స్ ఆధ్వర్యంలో... ఎ యిర్ స్ట్రీప్ మహిళా వాకర్స్ అధ్యక్షురాలు డాక్టర్ వనచర్ల విజయలక్ష్మి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ నిర్వహించారు. భారతీయ విద్యా భవన్ సంగీత అధ్యాపకురాలు ఎస్.కె ఫాతిమా బీబీని సత్కరించారు. కార్యక్రమంలో కుంట్ల కనకదుర్గ ఆర్ ఉదయ్ కుమారి డి వెంకటలక్ష్మి కె రామకృష్ణ కే రాజ్యలక్ష్మి ఎం నాగ సౌభాగ్య లక్ష్మి పాల్గొన్నారు.

వింగ్స్ ఆఫ్ ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్.... అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని వింగ్స్ ఆఫ్ ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆదిత్య డిగ్రీ కళాశాల సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమానికి ప్రిన్సిపాల్ లక్ష్మి సరోజ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా డాక్టర్ శోభారాణి, విద్యావేత్త కూతురు ప్రశాంతి పాల్గొని మహిళా సాధికారత గురించి వివరించారు. అసోసియేషన్ వ్యవస్థాపకులు సిరివెళ్ల సాయి మహంతి ర్, మేనేజర్ శ్రీనివాస్ కోశాధికారి గణేష్ సభ్యులు వినయ్ స్వామి నాని సూర్య మహేష్ పాల్గొన్నారు.





# అన్ని రంగాల్లోనూ మహిళలు ముందుండాలి




అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో (తాడేపల్లిగూడెం)

మహిళలు అన్ని రంగాల్లోనూ అభివృద్ధి సాధించి అన్నింట ముందుంటారో అప్పుడే మహిళా సాధికారత సాధించినట్లు అవుతుందని తాడేపల్లిగూడెం సివిల్ సీనియర్ డివిజన్ జడ్జి అదనపు సెషన్స్ జడ్జి కూనపు రెడ్డి మాధవి పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం మండలం పెద్ద తాడేపల్లి లోని వాసవి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం నిర్వహించిన మహిళా దినోత్సవం వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. భారతదేశం సంస్కృతి సాంప్రదాయాలకు ఏ విధంగా భారత రాజ్యాంగం కూడా అంత గొప్పగా నిర్వచింపబడిందని దానిలో అన్నింటికీ సమప్రదాయం ఇచ్చారని అందుకే భారతదేశంలో మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లోనూ తమ ప్రతిభను చాటుకుంటున్నారన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో ఏం కావాలనుకుంటు న్నారు ఇప్పటినుంచి అందరూ తగ్గట్టుగా సరైన ప్రణాళికను వేసుకుని ముందుకు సాగల న్నారు. వివిధ అంశాలలో నిర్వహించిన పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు.

# యువతకు ఉద్యోగ కల్పనే లక్ష్యం

## ప్రతి ఏడాది జాబ్ మేళా: ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

## జాబ్ మేళాకు అపూర్వ స్పందన


## 6,200 మంది అభ్యర్థుల పేర్ల నమోదు

## 2760 మందికి ఉద్యోగాలు కల్పన



అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో (తాడేపల్లిగూడెం)

తాడేపల్లిగూడెం నియోజకవర్గం లోని యువతకు ఉద్యోగం కల్పించడం లక్ష్యంగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం మండలం పెద్ద తాడేపల్లి లోని లోటస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఆదివారం నిర్వహించిన మెగా జాబ్ మేళా ను ఆయన ప్రారంభించారు. యువతకు ఉద్యోగాలు కల్పిస్తే కుటుంబానికి మేలు కలుగుతుంది అన్నారు. తనమీద విశ్వాసంతో ఓట్లు వేసి గెలిపించిన యువతకు ఉద్యోగాలు కల్పించడమే తన ధ్యేయం అన్నారు. జాబ్ మేళాలో ఉద్యోగాలు రాలేదని నిరుత్సాహం చదవద్దని మరల జాబ్ మీద నిర్వహిస్తామని చెప్పారు. లోటస్ స్కూల్ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ బొలిశెట్టి రాజేష్ మాట్లాడుతూ గత నెలలో నిర్వహించవలసిన జాబ్ మేళా ఎన్నికల కోడ్ కారణంగా వాయిదా పడింది అన్నారు. జనసేన ఐటి విభాగం సభ్యులు అడబాల షణ్ముఖ ,అడబాల రామారావు, గుండుమోగుల వెంకట్, గుండుమోగుల మణికంత, రావాడ దుర్గారావు, గని రాజు శంకర్, ములగాల ఫణి , ములగాల గౌతమ్, బండి కృష్ణ ఎంతో శ్రమించి కంపెనీలను తీసుకురావడంలో కృషి చేశారన్నారు. ఇకపై ప్రతి ఏడాది జాబ్ మేళా నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రిన్సిపాల్ బొలిశెట్టి దేవి ప్రియ, జనసేన నాయకులు వర్తనపల్లి కాశి, పుల్ల బాబి, పాలూరు వెంకటేశ్వరరావు, మైలవరపు రాజేంద్రప్రసాద్, నీలపాల దినేష్, పాల్గొన్నారు.





# ఆపదలోఉన్న ప్రతిఒక్కరికి అండగా కూటమి ప్రభుత్వం

## సీఎం రిలీఫ్ ఫండ్ అందజేసిన టీడీపీ కన్వీనర్ అరికట్ల జనార్దన్ నాయుడు





అక్షరవిజేత,మర్రిపాడు/నెల్లూరు బ్యూరో :

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు ఆనం రమనారాయణరెడ్డి అధ్యక్షతన నెల్లూరు ఆనం క్యాంప్ ఆఫీసు నందు మర్రిపాడు మండలం నుండి సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మండల టీడీపీ అధ్యక్షులు ఆరికట్ల.జనార్ధన్ నాయుడు చేతులమీదుగా పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ వివిధ రకాల వ్యాధులకు వైద్యం చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఉదారంగా ఆర్థిక సాయం అందించి అండగా తెలుగుదేశం పార్టీ నిలుస్తుందిఅని .ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరినీ ఆదుకునే ఉద్దేశంతోనే ప్రజా సంక్షేమ కార్యక్రమాలు కూటమి ప్రభుత్వం నిర్వహిస్తుందని..మర్రిపాడు మండలపరిధిలో సీఎం రిలీఫ్ ఫండ్ కు అర్హులైన 8 మందికి మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో చెక్కుల అందజేయడం అభినందించదగ్గ విషయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం స్థాయి, మండల స్థాయి టిడిపి నాయకులు కార్యకర్తలు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# విద్యార్థులు లక్ష్యాలనుంచుకుని లక్ష్యసాధన దిశగా పయనించాలి

## కళాశాల చైర్మన్ డి సువర్ణ రాజు మేరీ కమల






అక్షర విజేత, దేవరపల్లి

దేవరపల్లి బిహెచ్ఎస్ఆర్ అండ్ వివిఎల్ఎం డిగ్రీ కళాశాల ఆనంద్ ఎడ్యుకేషనల్ విద్యాసంస్థల చైర్పర్సన్ కళాశాల వ్యవస్థాపకులు కరస్పాండెంట్ డి సువర్ణ రాజు అన్నారు దేవరపల్లిలో డిగ్రీ కళాశాలలో ఫేర్వెల్ డే వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు అనంతరం జరిగిన సభకు కళాశాల ప్రిన్సిపాల్ బీడీఎన్ కుమార్ అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న మేరీ కమల సువర్ణ రాజులు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి అధ్యాపకులు చెప్పే పాఠాలను శ్రద్ధగా విని అధ్యయనం చేసి జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు డిగ్రీ ఉద్యోగాలకు ప్రధానమైందని ప్రణాళిక భాగంగా విద్యార్థులు చదువుకొని జీవితంలో ఉన్నత స్థానంలో ఉండాలన్నారు దేవరపల్లి ఎస్సై వి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ అలవర్చుకుని విద్యలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని విద్యార్థులకు ఆయన సూచించారు కళాశాల ప్రిన్స పాల్ బి డి ఎన్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలను తీర్చేతందుకు ఎప్పటి నుంచే ప్రాణాలకు పథకంగా చదువుకొని తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తీసుకుని జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు అనంతరం కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు సిబ్బంది ముఖ్య అతిథులుగా వచ్చిన మేరీ కమల సువర్ణ రాజు సుబ్రహ్మణ్యం ఘనంగా సత్కరించ జ్ఞాపకలను అందజేశారు అనంతరం విద్యార్థులు సాంస్కృతి కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి అలాగే సీనియర్ విద్యార్థులకు జూనియర్ విద్యార్థులు వీడ్కోలు ఫలితాలు ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ జూనియర్ విద్యార్థులు సీనియర్ విద్యార్థులను ఆదర్శంగా తీసుకుని విద్యలో మరింత ముందుకు సాగాలన్నారు ఈ కార్యక్రమంలో కళాశాల ఏవో డి. ఆనంద్ ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ ఎం ప్రియాంక, అధ్యాపకులు వెంకటేష్, నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, మహీధర్, కిరణ్ కుమార్, అనూష, కరిష్మా, సుజిత, సరళ, విక్రమ్, వెంకట్రావు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది. విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉగాది ఉత్సవాలకు ఆహ్వానం



అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో (తాడేపల్లిగూడెం)

గ్రామ దేవత బలుసులమ్మ తల్లి ఆలయంలో నిర్వహించే ఉగాది ఉత్సవాలలో పాల్గొనవలసిందిగా తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ కార్యదర్శి గొర్రెల శ్రీధర్ ను, భారతీయ జనతా పార్టీ నియోజవర్గ కన్వీనర్ ఈతకోట తాతాజీ లను ఆలయ కార్య నిర్వహణ అధికారి చంద్రశేఖర్ ఆహ్వానించారు. ఈ మేరకు ఆదివారం వారిని కలిసి దేవస్థానం క్యాలెండర్ ను ఉత్సవాల కరపత్రాన్ని అందజేశారు. నిర్వాహకులు శ్రీరంగం రామాంజనేయులు, జగన్నాథరాజు పాల్గొన్నారు.



## శ్రీ సీతారామ స్వామి ఆలయ పున ప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్యే మద్దిపాటి



అక్షర విజేత, దేవరపల్లి

తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం.దేవరపల్లి మండలం దుద్దుకూరు గ్రామంలో శ్రీ సీతారామస్వామి వారి ఆలయ పునఃప్రతిష్టా కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో గోపాలపురం నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు పాల్గొని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. వేద పండితులు ఆశీర్వచనాలు అందజేశారు. ఎమ్మెల్యే వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు ఆండ్రూ అనిల్, గన్ని మనీ హరికృష్ణ, ముళ్ళపూడి దొరజి చౌదరి, పెనుమత్స సుబ్బరాజు.తదితర ఎన్డీఏ కూటమి నాయకులు ఉన్నారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## ఉమెన్ ఫ్రెండ్లీగా ఎంపికైన సర్పంచ్ కు సత్కారం



అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో (తాడేపల్లిగూడెం)

మండలంలోని నందమూరు గ్రామం రాష్ట్రంలోనే మోడల్ ఉమెన్ ఫ్రెండ్లీ గ్రామంగా ఎంపిక కావడం అభినందనీయమని ఎంఎల్ఏ బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. గ్రామ సర్పంచ్ శనగన వరలక్ష్మి మహిళా దినోత్సవం సందర్భంగా ఢిల్లీలో నిర్వహించిన ఉమెన్ ఫ్రెండ్లీ వర్క్ షాప్ ఎంపిక కావడం హర్షనీయమన్నా రు. రాష్ట్రంలో ఆరు గ్రామాలు ఉమెన్ ఫ్రెండ్లీ గ్రామాలుగా ఎంపిక కాగా అందులో నందమూరు ఉండటం ఆనందంగా ఉందన్నారు. గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకురావడానికి తాను అన్ని విధాల సహకరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం సర్పంచ్ ను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో జనసేన యువనాయకులు బొలిశెట్టి రాజేష్, జనసేన మండల అధ్యక్షులు పుల్లాబాబి, అడపా ప్రసాద్, నాయకులు కొనకల హరినాథ్, మైలవరపు రాజేంద్రప్రసాద్ , మధుప్రియ, నిలపాలా దినేష్, కాళ్ల గోపికృష్ణ పాల్గొన్నారు.

# ఇచ్చిన ప్రతిహామీ నెరవేర్చే దిశగా కూటమి ప్రభుత్వం పాలన




దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి





అక్షరవిజేత,నెల్లూరు బ్యూరో

పేదల సంక్షేమం కోసం అనునిత్యం కష్టపడుతూ ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే దిశగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తున్నదని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి పేర్కొన్నారు.ఆదివారం నాడు నెల్లూరులోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆత్మకూరు నియోజకవర్గంలోని 27 మంది పేద లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను మంత్రి ఆనం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేదలకు ఎటువంటి కష్టం రాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం వివిధ రకాల సంక్షేమాన్ని అందిస్తుందన్నారు.గత ప్రభుత్వం మిగిల్చిన అప్పులను చెల్లిస్తూనే ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే దిశగా ప్రభుత్వం ప్రయాణిస్తుందన్నారు. ఇప్పటికే ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను నాలుగు వేలకు పెంచడం, మహిళలకు ఉచితంగా మూడు సిలిండర్లు అందించడం జరిగిందన్నారు. అదేవిధంగా గత ప్రభుత్వం కేంద్ర ఆర్థిక సంఘ నిధులను పంచాయతీలకు అందించకుండా పంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేసిన దశ నుండి 15వ ఆర్థిక సంఘ నిధులను నేరుగా పంచాయతీలకు పంపినటువంటి గొప్ప ప్రభుత్వం తమదన్నారు. అదేవిధంగా తల్లికి వందనం పథకం కింద బడికెళ్లే ప్రతి బిడ్డకు 15వేల చొప్పున కుటుంబంలోని అందరు బిడ్డలకు అందిస్తామన్నారు. ఇందులో ఎటువంటి సందేహం లేదని తెలిపారు. అలాగే రైతాంగానికి అన్నదాత సుఖీభవ పేరుతో 20 వేల రూపాయలను మూడు విడతలుగా అందిస్తామన్నారు. అప్పులకుప్పగా మారిన రాష్ట్రాన్ని ఆర్థికంగా గాడిన పెడుతూ, ఒక్కొక్క హామీని క్రమంగా నెరవేరుస్తున్నామన్నారు. అదేవిధంగా ప్రధానమంత్రి కేంద్ర ఆర్థిక మంత్రుల సహాయ సహకారాలతో పోలవరాన్ని పూర్తి చేస్తామన్నారు. అలాగే త్వరలోనే రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణ పనులు మొదలై రాజధాని పరిసర ప్రాంతాలు కళకళలాడే రోజులు వస్తున్నాయన్నారు. అదేవిధంగా శాసనసభకు గౌరవమివ్వని, ప్రజాతీర్పుకు తిలోదకాలిస్తూ, ప్రజాస్వామ్య విలువలకు పాతర వేసిన ప్రతిపక్షంను ప్రజలు శాశ్వతంగా బహిష్కరిస్తారన్నారు. శాసనసభకు హాజరుకాకుండా పత్రికా సమావేశాల ద్వారా ప్రశ్నిస్తూ, శాసనసభ ద్వారా సమాధానం చెప్పమని కోరడం విడ్డూరమన్నారు. ఇది ప్రజల తీర్పును అవహేళన చేయడమేనన్నారు. ఈ విధమైన వింత పోకడలను, అప్రజాస్వామ్య విధానాలను విడనాడాలని ప్రతిపక్షానికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు నియోజవర్గ వివిధ స్థాయిల నాయకులు అనేకమంది పాల్గొన్నారు.

# నేడు రామాలయ పునః ప్రతిష్టాపన



అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో (తాడేపల్లిగూడెం)

మండలంలోని ఆరుళ్ల లో నూతనంగా నిర్మించిన మీ కోదండ రామాలయ పునః ప్రతిష్ట కార్యక్రమాలు సోమవారం నుంచి మూడు రోజులపాటు నిర్వహిస్తున్నట్లు మాజీ సర్పంచ్ ఆలయ కమిటీ చైర్మన్ మాక రాజు సతీష్ తెలిపారు. మూడు రోజుల పాటు సాగే క్రతువుకు అన్ని ఏర్పాట్లు చేశామని చెప్పారు. వంద సంవత్సరాల క్రితం తమ పూర్వీకులు ఈ రామాలయాన్ని చిన్న పెంకుటింట్లో, చెక్క విగ్రహాలతో ఏర్పాటు చేశారని, దాని స్థానంలో 50 ఏళ్ల క్రితం తమ పెద్దలు ఆలయాన్ని నిర్మించారన్నారు. అది జీర్ణావస్థకు చేరుకోవడంతో 2019లో శ్రీవాణి ట్రస్ట్ ద్వారా పది లక్షల రూపాయలు మంజూరు కావడంతో శ్రీ కోదండ రామాలయం నూతన నిర్మాణ కార్యక్రమాన్ని చేపట్టమన్నారు. తమ కుటుంబీకులతో పాటు బంధుమిత్రులు, గ్రామస్తులు పలువురు భక్తులు, దాతలు విరాళాలతో సహకరించారని చెప్పారు. సోమవారం ఉదయం 9 గంటలకు కలశ పూజతో మహోత్సవం ప్రారంభమవుతుందన్నారు. రెండో రోజు మంగళవారం విగ్రహాలకు జలాధివాసం, ధాన్యాధివాసం, పంచశయ్య అధివాసం, పుష్పాదివాసం, శాంతి హోమాలు చేపడతామని మూడవ రోజు బుధవారం ఉదయం 10 గంటల 41 నిమిషాలకు విగ్రహాలను ప్రతిష్టాపన చేస్తామన్నారు. ఈ మహోత్సవాలకు ప్రభుత్వ విప్, తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి వలవల మల్లికార్జునరావు (బాబ్జి), బీజేపీ నియోజకవర్గ ఇన్చార్జి ఈతకోట తాతాజీ, మాజీ దేవదాయ ధర్మదాయ శాఖామాత్యులు కొట్టు సత్యనారాయణ, మాజీ అప్సడ చైర్మన్, ఆంధ్రప్రదేశ్ వైఎస్ఆర్సిపి రైతు విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డి రఘు రామ్ నాయుడు ముఖ్య అతిథులుగా పాల్గొంటారన్నారు. మాజీ శాసనసభ్యులు ఈలి వెంకట మధుసూదన రావు (నాని), జడ్పిటిసి ముత్యాల ఆంజనేయులు, ఎంపీపీ పొనుకుమాటి శేషులత, గ్రామ సర్పంచ్ మాకరాజు వరలక్ష్మి అతిథులుగా పాల్గొంటారని తెలిపారు. ఈ ఆలయ నిర్మాణంలో రంగినేని సత్యనారాయణ రాజు, మూర్తమ్మ దంపతులు, వారి కుటుంబ సభ్యులు ధ్వజస్తంభం మండపం దాతలుగాను, మోగసాటి సాంబశివ ప్రసాద్ రాజు, సుజాత రాణి దంపతులు, వారి కుటుంబ సభ్యులు విగ్రహ దాతలుగాను ఉన్నారని పేర్కొన్నారు. రామాలయం పునః ప్రతిష్టాపన మహోత్సవంలో గ్రామస్తులతో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి రాముల వారి కృపకు పాత్రులు కావాలని మాకరాజు సతీష్ విజ్ఞప్తి చేశారు. మూడవ రోజు బుధవారం భారీ అన్న సమారాధన ఏర్పాటు చేశామన్నారు. దీనికి అవసరమైన బియ్యం మొత్తాన్ని మహాశివభట్టు గంగరాజు ఇచ్చారని తెలిపారు. ఈ మహా కృతువు వేదాగమ పండితులు బ్రహ్మశ్రీ ఫణి శర్మ ఆచార్యాత్వంలో ఆగమ పండితులు బ్రహ్మశ్రీ భైరవభట్ల మురళీకృష్ణ శర్మ బ్రహ్మత్వంలో జరుగుతుందని తెలిపారు. భద్రాచలం నుంచి కూడా వేద పండితులు, అర్చక స్వాములు వస్తున్నట్లు సతీష్ వెల్లడించారు. విలేకరుల సమావేశంలో మాజీ ఉపసర్పంచ్ ఊడిమూడి నాగరాజు, కమిటీ సభ్యులు ముత్తా వీరభద్రం, అప్పికట్ల సుబ్బరాజు, ఉప్పలపు వెంకట్ రాజు, రాయబట్టు రామరాజు, మహాశివబట్టు సత్యనారాయణ రాజు, రంగినేని శేషమరాజు, మహాశివబట్టు శ్రీనివాసరాజు, కట్టా రామలక్ష్మి, కట్టా సాయిరామరాజు, ఉప్పల పాపిరాజు పాల్గొన్నారు.

# 14జరిగే జనసేన ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయండి



అక్షరవిజేత,భీమవరం :

ఈనెల 14న పిఠాపురంలో జరిగే జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్, భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు పిలుపు నిచ్చారు. భీమవరం క్యాంపు కార్యాలయంలో జనసేన పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ కేంద్రంలోనూ, రాష్ట్రంలోని ఎన్డీఏ ప్రభుత్వాలు ఏర్పడటంలో జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కీలక పాత్ర పోషించారని అన్నారు. పార్టీ

**ఎమ్మెల్యే అంజిబాబు**

ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు సుమారు ఐదు నుండి ఆరు లక్షల మంది కార్యకర్తలు వస్తారని అన్నారు. సొంత వెహికల్స్ లేని వారి కోసం వాహనాలు ఏర్పాటు చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ సభను విజయవంతం చేయడానికి భీమవరం, ఉండి నియోజకవర్గాల బాధ్యత తనపై ఉంచారని తెలిపారు. పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కొటికలపూడి గోవిందరావు మాట్లాడుతూ మరొకసారి సమావేశం ఏర్పాటు చేసుకుని ఏ విధంగా వెళ్లాలి, ఎంతమంది వెళ్లాలి, తదితర ఏర్పాట్ల గురించి త్వరలోనే వెల్లడిస్తామని చెప్పారు. సమావేశంలో జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు పాల్గొన్నారు.

# పీఏసి చైర్మన్ అంజిబాబును కల్సిన కేంద్రమంత్రి వర్మ

## పిఏసి చైర్మన్ ఎంతో కీలకమైన పదవి .. కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ



అక్షరవిజేత,భీమవరం :

రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్, భీమవరం ఎమ్మెల్యే అంజిబాబును కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాస వర్మ కలిసి అభినందించారు. ఆదివారం ఎమ్మెల్యే అంజిబాబు నివాసానికి చేరుకుని వారికి శాలువా కప్పి సత్కరించారు. పిఏసి చైర్మన్ పదవి అనేది ఎంతో కీలకమైన పదవీ అని, మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన సీనియర్ నాయకుల ఎమ్మెల్యే అంజిబాబు అని అన్నారు. వారు ఈ పీఏసి చైర్మన్ పదవి అందుకోవడం అభినందనీయమని అన్నారు. రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ అనేది కేబినెట్ స్థాయి పదవితో సమానమని, ఎమ్మెల్యే అంజిబాబు ఇంకా మరెన్నో ఉన్నత పదవులను అధిరోహించాలని కోరుకుంటున్నానని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే అంజిబాబును సత్కరించారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు కోళ్ల నాగేశ్వరరావు, పొత్తూరి బాపిరాజు, వినోద్ వర్మ, బిజెపి నాయకులు అరసవల్లి సుబ్రమణ్యం, అడ్డగర్ల ప్రభాకర్ గాంధీ తదితరులు పాల్గొన్నారు.



# సచివాలయాలకు ఒక విఆర్వోను నియమించడం సరికాదు

## దీనివల్ల 7500 మంది వీఆర్వో లకు నష్టం.. గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు రవీంద్ర.

అక్షరవిజేత,భీమవరం :

రాష్ట్రంలో రెండు సచివాల యాలను కలిపి ఒక క్లస్టర్ చేసి ఒక విఆర్వోను నియమించడం తో సుమారు 7500 మంది క్యాడర్ స్ట్రెంత్ తగ్గిపోతుందని గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్ర అన్నారు. ఆదివారం భీమవ రం అంకాల ఆర్ట్స్ అకాడ మీలో ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం సమావేశాన్ని నిర్వహించారు. రవీంద్ర మాట్లాడుతూ అర్హులైన విఆర్వోలందరికీ సీనియార్టీ ప్రకారం ముందుగా ప్రమోషన్లు కల్పించితర్వాత రేషనలైజేషన్ ప్రక్రియలో క్లస్టర్ విధానం తీసుకోవాలని అన్నారు. ఇప్పటికే విఆర్వోలు అనేక ఇబ్బందులకు గురై ఇతర శాఖ వారి పనులు సర్వేలతో ఇబ్బంది పడుతుంటే ఇప్పుడు కస్టర్ విధానం పేరుతో రెండు సచివాలయాలకు ఒక విఆర్వో ను నియమిస్తే రెవెన్యూ సేవలు పూర్తిగా ఆలస్యమవుతాయని, రైతులు, ప్రజలు, ఇబ్బంది పడతారని, అందువలన ఇప్పటివరకు వరకు ఉన్న సచివాలయానికి ఒక విఆర్వో విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. క్యాడర్ స్ట్రెంత్ తగ్గిపోతే ప్రమోషన్ కోసం ఎదురుచూస్తున్న అర్హులైన వీఆర్వోలకు తీవ్ర నష్టం జరుగుతుందని, అర్హులైన వీఆర్వో లకు ప్రమోషన్లు కల్పించి క్యాడర్ స్ట్రెంత్ తగ్గకుండా చూడాలన్నారు. పంచాయతీ సెక్రటరీలు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, వీఆర్వోలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాష్ట్ర ఉపాధ్యకులు మిరియాల లక్ష్మినారాయణ, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు జకరయ్య, విఆర్ఓ సంఘం నాయకులు, భీమవరం డివిజన్ అధ్యకు కార్యదర్శులు, కెనడీ, సురేష్, నర్సాపురం డివిజన్ అధ్యకులు కీ, సత్తిబాబు, తాడేపల్లిగూడెం డివిజన్ సక్రటరీ ముత్యాలు అన్ని మండలాల అధ్యక్ష కార్యదర్శులు వీఆర్వోలు పాల్గొన్నారు.



# ప్రతిభావంతులను ప్రోత్సహించాలి

## 219 మంది విద్యార్థులకు రూ10 లక్షల 95 వేలు స్కాలర్ షిప్స్ అందించిన ఎమ్మెల్యే అంజిబాబు.



అక్షరవిజేత,భీమవరం :

దాతలందిస్తున్న సహకారాల ను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని భవిష్యత్ లో ఉన్న తస్థాయికి చేరుకోవాలని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం అల్లూరి సీతారామరాజు సాంస్కృతిక కేంద్రంలో అల్లూరి సీతారామరాజు సేవా సమితి ఆధ్వర్యంలో 47 మంది దాతల సహకారంతో పట్టణంలోని 219 మంది విద్యార్థులకు రూ 10 లక్షల 95 వేలు స్కాలర్ షిప్స్ లను ఎమ్మెల్యే అంజిబాబు అందించారు. ప్రతిభావంతులను ప్రోత్సహిస్తే అన్ని రంగాల్లోనూ రాణిస్తారని, ప్రతిభకు పేదరికం అడ్డుకాదని అన్నారు. భీమవరం నియోజకవర్గంలో విద్యకు దూరంగా విద్యార్థులు ఉంటే తమ దృష్టికి వస్తే వారి ఉన్నత విద్యకు సహకారం అందిస్తామని అన్నారు. అనంతరం ఒక ఎంఎంబిఎస్, ఒక బిడిఎస్, ఒక సీఏ, ఒక ఎం టెక్, ఒక ఎంపిటి, ఇద్దరు బి ఫార్మసి, అరుగురు పిజి, 80 మంది బి టెక్, 4 గురు డిప్లొమా, 7 గురు డిగ్రీ, 5 గురు ఐటిఐ విద్యార్థులకు మొత్తం రూ 10 లక్షల 82 వేలు, 110 మంది జెఎల్ బి హైస్కూల్ విద్యార్థులకు రూ 13,750 ఫీజు అందించారు. కార్యక్రమంలో రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ వేగేశ్న కనకరాజు సూరి,

అల్లూరి సీతారామరాజు సేవా సమితి అధ్యక్ష, కార్యదర్శ సుబ్బరాజు, సుబ్రహ్మణ్య రాజు, ఇందుకూరి రామలింగరాజు, వేగేశ్న రమణరాజు, జి సత్యనారాయణ రాజు, వేగేశ్న రామకృష్ణంరాజు, ఝాన్సీ, కనుమూరి సత్యనారాయణ రాజు, పొత్తూరి బాపిరాజు, కారుమూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# పథకం పారదర్శకంగా ప్రజలకు చేరువ చేయాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉంది

## టిడిపి పాలిటి బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణ



అక్షర విజేత కోటనందూరు.

కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం మండల టీడీపీ అధ్యక్షుడు చొక్కా ప్పారావు అధ్యక్షతన తొండంగి మండల తెలుగు దేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశం జరిగింది.ముఖ్య అతిథిగా పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు హాజరైయ్యారు.పార్టీ శ్రేణులను ఉద్దేశించి ప్రసంగించిన యనమల పల్లె ప్రగతికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని, అభివృద్ధి పనులకు దండిగా నిధులు తెప్పిస్తామన్నారు.ఇదే సమయంలో

గ్రామ నాయకులు క్షేత్ర స్థాయిలో ప్రజా అవసరాలను గుర్తించి అభివృద్ధి పనుల ప్రతిపాదనలు రూపొందించాలన్నారు.ప్రతి పథకం

పారదర్శకంగా ప్రజలకు చేరువ చేయాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు.ఏకపక్ష నిర్ణయాలు విడనాడీ సమిష్టిగా పనిచేయాలని సూచించిన యనమల అభివృద్ధిని కాంక్షించి ఎవరైనా పార్టీలోకి వస్తే స్వాగతించండి,అంతేగాని బలవంతపు చేరికలకు చోటివ్వొద్దనియ నమల ఉద్బోధించారు.సమావేశంలో సీనియర్ నేతలు యనమల రాజేష్, విజయబాబు, కోడా వెంకటరమణ,సిద్ధా రాంబాబు,బైరవర్జుల చందు, చొక్కా కాశీ మనిమల కొండబాబు, అంగులూరి సుధాకర్,కాలిబోయిన చంద్రరావు,సిద్దా రాంబాబు,అరిగెల నర్సింహమూర్తి,కొయ్యా కేశవ్,తాటిపర్తి శ్రీను,నేమాల కృష్ణ,

దూలం మురళి తదితరులు పాల్గొన్నారు.

# ఏఎంజి పాఠశాలలో ఘనంగా నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకలు




అక్షర విజేత చిలకలూరిపేట

,,,, చిలకలూరిపేట ఎఎంజి ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏఎంజీ ఇండియా ఇంటర్నేషనల్ డైరెక్టర్అరుణ్ కుమార్ కంటి మహంతి పర్యవేక్షణలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది ప్రైమరీ స్కూల్ మరియు హై స్కూల్ చదువుతున్న విద్యార్థులు వారి యొక్క తల్లిదండ్రులు ఏం జి పాఠశాలలకు విచ్చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో పాఠశాల చదువుతున్న బాలికలు వివిధ సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది వీటిలో రాణి రుద్రమదేవి జీవిత చరిత్ర, మరియు నేటి సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు నాటికల రూపంలో విద్యార్థులు ప్రదర్శించడం జరిగినది అలాగే మహిళలకు గేమ్స్ మరియు పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి బహుమతులు ఇవ్వడం జరిగినది ఆ తర్వాత ప్రతి విద్యార్థి వారి యొక్క తల్లి కి పూలతో సత్కరించి వారి యొక్క విధేయతను తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఏ ఎం జి హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు కే కృపాదానం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు వారి యొక్క తల్లిదండ్రులు పాల్గొనడం జరిగినది

# భారత రాజ్యాంగాన్ని రక్షించుకునే బాధ్యత దళితలదే



అక్షరవిజేత,భీమవరం :

భారత రాజ్యాంగాన్ని రక్షించుకునే బాధ్యత దళిత ప్రజలపై ఉందని, భారత రాజ్యాంగాన్ని కుట్లు పొడవ డానికి కొన్ని దృష్ట్యా శక్తులు భయలుదేరాయని జాతీయ దళిత నాయకులు జేబి రాజు అన్నారు. భీమవరం అంబే ద్కర్ భవనం లో జరిగిన ఎస్సీ వేల్పర్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో భారత రాజ్యాంగ రక్షణపై సదస్సు నిర్వహిం చారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ వాటిని ఎదు ర్కొనేందుకు ధైర్యంగా దళిత ఉద్యోగులు, దళిత రాజకీయ నాయకులు యువకుల ముం దుకు రావాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో ఎస్సీ వెల్ఫేర్ అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బి రత్నప్రదీప్, జాయింట్ సెక్రటరీ సలీం రాజు, కేసి రాజు, శ్రీకర్, గంటా సుందర్ కుమార్, వర్ధనపు రాజేష్, డా కుమార్ రాజు, సంది విజయ్ కుమార్, సుదీర్ బాబు, కృష్ణ మోహన్, రాజేష్ కుమార్, దేవదానం, బండి మధు, బుంగ అధాం, కోనా జోసెఫ్, ఈది రవికుమార్, కమలకర్ తదితరులు పాల్గొన్నారు.




# ఆలపాటి. రాజేంద్రప్రసాద్ గెలుపులో ప్రైవేటు ఉపాధ్యాయులు - అధ్యాపకులు కీలక పాత్ర పోషించి, గెలిపించారని మాజీ మంత్రివర్యులు, ప్రస్తుత శాసనసభ్యులు పత్తిపాటి. పుల్లారావు

అక్షర విజేత చిలకలూరిపేట

ఆదివారం సాయంత్రం ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు ఉపాధ్యాయులు మరియు అధ్యాపకుల ఫోరం ఆధ్వర్యంలో శాసనసభ్యులు పత్తిపాటి పుల్లారావు ని సత్కరించారు. చిలకలూరిపేట అభివృద్ధి ప్రదాత ప్రత్తిపాటి అని, ఫోరం కార్యదర్శి షేక్.అబూబకర్ అన్న మాటలను శాసనసభ్యులు పత్తిపాటి. పుల్లారావు గుర్తుంచుకొని మెచ్చుకున్నారు. వేదాంతం పార్థసారధి (వేద స్కూల్) ఉపాధ్యాయులు వేదమంత్రాలతోటి ప్రత్తిపాటి పుల్లారావు ని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఫోరం వ్యవస్థాపకులు షేక్. జాఫర్, కార్యదర్శి షేక్.అబూబకర్, సభ్యులు చుండి.శివప్రసాద్, ఆల్ బీన్, ఐ.వి. సుబ్బారావు మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పుల్లారావు



అక్షర విజేత ఎడ్లపాడు

యడ్లపాడు లోని నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో పుటిగంపు సరిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే పుల్లారావు ప్రారంభించారు. విజయవాడ హెచ్ సి జి క్యాన్సర్ హాస్పిటల్, గుంటూరు హెల్త్ కేర్ హాస్పిటల్, శ్రీకృష్ణ ఫ్రీ మెడికల్ ఆర్గనైజేషన్ వారి సహకారంతో క్యాన్సర్ స్క్రీనింగ్ (పాప్ స్విమ్మర్, పిఎస్ఏ, సిఏ 125) (రూ. 5 వేల విలువైన పరీక్షలు), గుండె జబ్బులకు సంబంధించి బిపి, షుగర్, ఈసీజీ, టు డి, ఎకో, పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. కార్డియాలజిస్ట్ డాక్టర్ ఫారుక్ ఖాన్, డాక్టర్ వినోద్ ఆధ్వర్యంలో 250 మంది శిబిరంలో వైద్య సేవలు సద్వినియోగం చేసుకున్నట్లుఫౌండేషన్ చైర్మన్ పుట్టిగంపు వెంకటేశ్వరరావు తెలియజేశారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

## డీబీఎన్ కు డాక్టరేట్...



ఊటీ లో ట్రైబల్ కల్చర్ సెంటర్లో గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఆదివారం యూనివర్సిటీ వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న ప్రముఖులను గుర్తించి గౌరవ డాక్టరేట్ ను ప్రధానం చేశారు. మంగళగిరికి చెందిన డీబీఎన్ గ్రూపు సంస్థలు చైర్మన్ దేవతి భగవన్నారాయణ సేవలను యూనివర్సిటీ గుర్తించి గౌరవ డాక్టరేట్ ప్రధానం చేసింది. గౌరవ డాక్టర్ ఆఫ్ హ్యూమానిటీ విభాగంలో భగవన్నారాయణకు గౌరవ డాక్టరేట్ ను అందజేశారు. మాజీ మద్రాస్ హైకోర్టు జడ్జి డాక్టర్ వెంకటేష్, గవర్నమెంట్ చీఫ్ సెక్రటరీ తమిళనాడు సంపత్ కుమార్, వైస్ ఛాన్సర్ డాక్టర్ మ్యానువల్, జాయింట్ డైరెక్టర్ డాక్టర్ కందుకూరి విజయ మోహన్, దేశ విదేశాల నుంచి విచ్చేసిన ప్రతినిధుల సమక్షంలో డాక్టరేట్ ప్రధానోత్సవం జరిగింది. డీబీఎన్ కు డాక్టరేట్ రావడం పట్ల డాక్టర్ మునుగుపాటి వెంకటేశ్వరరావు, స్థానిక రచ్చబండ ఫ్రెండ్స్ సర్కిల్ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.




# 6నెలల్లో యడ్లపాడు మండలంలోని రోడ్ల పనులు పూర్తికావాలి

**మాజీమంత్రి ప్రత్తిపాటి**
**బోయపాలెం - చెంఘిజ్ ఖాన్ పేట సీసీ రోడ్డు నిర్మాణానికి శంఖుస్థాపన చేసిన ప్రత్తిపాటి.**
**3.8 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణం, 500 మీటర్ల డ్రైనేజ్ పనులు వర్షాకాలం నాటికి పూర్తిచేయాలని అధికారుల్ని ఆదేశించిన పుల్లారావు.**







అక్షర విజేత ఎడ్లపాడు

యడ్లపాడు మండలంలోని రోడ్లనిర్మాణ, పనుల్ని 6 నెలల్లో పూర్తిచేస్తామని, నియోజకవర్గంలో ఎక్కడా రోడ్ల సమస్య ఉండటానికి వీల్లేదని, రాష్ట్రంలోని అన్ని ప్రధాన రోడ్ల మరమ్మతులు, నిర్మాణ పనుల్ని కూటమిప్రభుత్వం ఇప్పటికే 90 శాతానికి పైగా పూర్తిచేసిందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ఆదివారం యడ్లపాడు మండలంలోని బోయపాలెం-చెంగిజ్ ఖాన్ పేట రోడ్డు నిర్మాణపనులకు శంఖుస్థాపన చేసిన అనంతరం మాజీమంత్రి గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడారు. గ్రామాలు, మండల కేంద్రాల నుంచి నియోజకవర్గ కేంద్రానికి అనుసంధానంగా మంచి రోడ్లు ఉంటేనే రాకపోకలు సక్రమంగా, వేగంగా ఉంటాయని, తద్వారా ప్రజల వ్యక్తిగత..వ్యాపార.. వ్యవసాయ కార్యకలాపాలకు ఇబ్బందులు ఉండవని ప్రత్తిపాటి తెలిపారు. 3.8 కిలోమీటర్ల సీసీ రోడ్డు నిర్మాణ పనులన్నీ వర్షాకాలం లోపే పూర్తిచేయాలని, పనుల్లో నిర్లక్ష్యానికి తావులేకుండా నాణ్యతప్రమాణాలు తగ్గకుండా రోడ్డు నిర్మాణం పూర్తిచేయాలని మాజీమంత్రి ఆదేశించారు. 3.8 కిలోమీటర్లలోనే 500 మీటర్ల వరకు బోయపాలెం గ్రామ మధ్యలో డ్రైనేజ్ నిర్మాణాన్ని కూడా పూర్తిచేయాలన్నారు. బోయపాలెం %-% లింగారావుపాలెం రోడ్డు పనులకు కూడా అనుమతులు మంజూరయ్యాయని, త్వరలోనే ఆ పనులు కూడా ప్రారంభిస్తామని ప్రత్తిపాటి తెలియచేశారు. ఫిరంగిపురం నుంచి లింగారావుపాలెం రోడ్డు నిర్మాణ పనులపై అధికారుల్ని ఆరాతీసిన ఆయన అనుకున్న సమయానికి ఆ పనులు పూర్తి కావాలని, వర్షాలు ప్రారంభమైతే పనులకు అవరోధం కలుగుతుందని అధికారులకు సూచించారు. రోడ్ల నిర్మాణంలో ఎక్కడా అవకతవకలు జరగడానికి వీల్లేదని, నాణ్యతా ప్రమాణాలకు తగినట్టుగా పనులు జరిగేలా చూడాల్సిన బాధ్యత సంబంధిత అధికారులదేనని మాజీమంత్రి స్పష్టంచేశారు. రోడ్లు బాగా వేయలేదని జనం నుంచి ఫిర్యాదు వస్తే, బాధ్యులైన వారిపై కఠిన చర్యలుంటాయని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజా రమేష్, టీడీపీ నాయకులు కామినేని సాయి బాబు, వీర రెడ్డి, శ్రీనివాసరెడ్డి, కక్కెర నాగేశ్వరరావు, షేక్ రాజా మహమ్మద్, బద్దుల నరసయ్య, షేక్ బుడే, గ్రామ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# పార్టీ మనుగడ కోసమే వైసీపీ యువత పోరు

**నాడు నిరుద్యోగులు, విద్యార్థులను వంచించి నేడు పోరాటమా..**
**జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి**



అక్షర విజేత చిలకలూరిపేట

జనాదరణ కరువై ఉనికి వైసీపీ చేస్తున్న డ్రామాలను ప్రజలు తిప్పికొడుతున్నారని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి అన్నారు. ఆదివారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ నెల 12వ తేదీన "యువత పోరు" పేరుతో వైసీపీ ధర్నాలకు పిలుపు నిచ్చిందని, గతంలో ప్రజాదరణ లేని కారణంగా ఫీజు పోరు పేరుతో నిర్వహించతలపెట్టిన కార్యక్రమాలు వాయిదా పడ్డాయని గుర్తు చేశారు. దాన్ని పేరు మార్చి తిరిగి యువత పోరుతో కొత్త వీధినాటకాలకు తెరతీస్తున్నారని విమర్శించారు.

**నిరుద్యోగ యువతను దగా చేసిన జగన్**

వైసీపీ సీనియర్లు ఒక్కొక్కరు వైసీపీకి గుడ్‌బై చెబుతుంటే, వలసలను నివారించడంలో విఫలమైన జగన్... పార్టీ మనుగడ కోసం కూటమి ప్రభుత్వంపై ఆందోళనలు చేపడుతున్నారని బాలాజి వెల్లడించారు. గత 5 ఏళ్లకు రూ. 4,271 కోట్లు ఫీజు బకాయిలు పెట్టిన వైసీపీ అధినేత జగన్, విద్యార్థుల కోసం పోరాటం చేస్తానని చెప్పటం హాస్యస్పదంగా వుందని. విద్యార్థులు, యువత జీవితాలతో ఆడుకోవటానికి యువత పోరుతో అంటూ మరో కొత్త డ్రామాకు తెరతీస్తున్నారని ఎద్దేవా చేశారు..వైసీపీ నాయకులు ఉనికి కోసం చేసే దొంగ పోరులను యువకులు, విద్యార్థులు నమ్మటానికి సిద్ధంగా లేరని తెలిపారు. వైసీపీ పాలనలో ఎంతో మంది విద్యార్థులను ఫీజు విషయంలో కళాశాల యాజమన్యాలు వేధించాయని, కొన్ని చోట్ల హాల్ టిక్కెట్లు నిలిపివేసి, పరీక్షలు రాయకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురిచేశారని గుర్తు చేశారు. ఏడు లక్షల మంది విద్యార్థులను వైసీపీ ప్రభుత్వం విద్యకు దూరం చేసిందని ఆరోపించారు. జగన్ ఐదేళ్ల పాలనలో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించకుండా యువతకు ద్రోహం చేశారని బాలాజి గుర్తు చేశారు.ఐదేళ్ల వైసీపీ పాలనలో లక్షల మంది నిరుద్యోగులు జగన్ చేతిలో వంచనకు గురయ్యారని పేర్కొన్నారు నిరుద్యోగ యువతీ, యువకుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని వెల్లడించారు. రాష్ట్రం లోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ఇప్పటికే అనేక పథకాలు ప్రవేశపెట్టిందని వివరించారు. ఇందులో భాగంగానే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయనున్నారని, 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి చేయనున్నారని చెప్పారు. విద్యార్థులు,యువత గురించి మాట్లాడే నైతిక హక్కు వైసీపీ కి లేదని, ప్రచార ఆర్భాట కోసం, పార్టీ మనుగడ కోసం చేసే యువత పోరులో విద్యార్థులు, యువత మద్దతు ఇవ్వరని వెల్లడించారు.

# సీ.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మాజీమంత్రి ప్రత్తిపాటి



అక్షర విజేత చిలకలూరిపేట నాదెండ్ల

నాదెండ్ల , చిలకలూరిపేట మండలాలకు చెందిన 34 మంది పేదలకు మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదివారం తన నివాసంలో సీ.ఎమ్.ఆర్.ఎఫ్ (ముఖ్య మంత్రి సహాయ నిధి) చెక్కులు పంపిణీ చేశారు. రూ. 37,14,870 ల విలువైన చెక్కుల్ని లబ్ధిదారులకు స్వయంగా అందించిన ఆయన, గత ప్రభుత్వం సీ.ఎం.ఆర్.ఎఫ్ సహాయాన్ని పూర్తిగా నిలిపివేయడంతో, అనారోగ్యంతో బాధపడే లక్షలాది పేదలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. సకాలంలో నాణ్యమైన వైద్యం అందక మరణాలు సంభవించినా గత ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి పంపిణీ గురించి ఏమాత్రం ఆలోచన చేయకపోవడం విచారకరమని పుల్లారావు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజా రమేష్, టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, తదితులున్నారు.

# శ్రీకాంత్ స్పీచ్ తెరిపి హియరింగ్ ఇన్స్టిట్యూట్ వెల్ఫేర్ సొసైటీ వారి అంతర్జాతీయ మహిళా దినోత్సవం






అక్షర విజేత కోటనందూరు.



కాకినాడ జిల్లా తుని నియోజకవర్గానికి చెందిన శ్రీకాంత్ స్పీచ్ తెరపి హీరింగ్ ఇనిస్ట్యూట్ వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధి బోడపాటి కాంతం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు కాకినాడ అంబేద్కర్ బాబు జగజీవన్ రావ్ కమ్యూనిటీ హాల్ లో ఘనంగా నిర్వహించారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ సమాజంలో ప్రతి మహిళా అనేక కారణాల వలన వివక్షతకు గురి అవుతుందని గుర్తించి ఈ మహిళా దినోత్సవం రోజు మహిళల యొక్క హక్కులు బాధ్యతలు వారు చేయవలసిన విధులు గురించి చర్చించి వారికి ధైర్యాన్ని నింపారు. ఈమె జిల్లాలో చేసిన సేవా కార్యక్రమాలు గుర్తించి రోడ్డు సేఫ్టీ మెంబర్గా బాధ్యతలు తీసుకున్నప్పటి నుండి వివిధ సేవా కార్యక్రమంలో తన వంతు ప్రజలను చైతన్యం చేస్తూ తన వంతు బాధ్యతను నిర్వర్తిస్తూ తన సొంత నిధులతో ఆకలి అన్నవారికి అన్నం పెట్టడమే ధ్యేయంగా ప్రతిరోజు ఏదో ఒక సేవా కార్యక్రమం చేస్తూ అనేకమంది అధికారుల మనలను పొందుతుంది. ఈరోజు ఏడిద నూకాలమ్మ, చెందాడ సత్యవతి, కండవల్లి లక్ష్మమ్మ, పైడిమల్ల నూకాలమ్మ, పట్టే సీత, అను మహిళలకు దుస్సాలు తో గణ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవో ప్రతినిధులు , భవాని, సత్య, టైలరింగ్ టీచర్ సుజాత, చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చిన మహిళలు పాల్గొన్నారు.

# శ్రీ కనకదుర్గ అమ్మవారి ఉత్సవాలు

**గోపాలపురం అక్షర విజేత,**

మండలంలోని నందిగూడెం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి వార్షిక మహోత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. గ్రామ శివారులో పాప చెరువు గట్టు వద్ద ఉన్న ఈ అమ్మవారి ఆలయం భక్తులకు నిలయంగా మారింది. భక్తుల కొంగుబంగారంగా కోరిన కోర్కెలు తీర్చే అమ్మవారి గా కొలవబడు తున్న ఈ ఆలయాన్ని గత 80 ఏళ్ల కిందట రేగులకుంట గ్రామానికి చెందిన ఒక భక్తుడు నిర్మించినట్లు స్థానికులు చెబుతున్నారు. అప్పటినుండి ఇప్పటివరకు ఈ ఆలయం వద్ద ప్రతి ఏట ఐదు రోజులు పాటు ఉత్సవాలను నిర్వహించడం ఆనవాయితీ గా మారింది. గత కొన్ని ఏళ్ల కిందట ఈ ఆలయానికి వచ్చే భక్తుల సంఖ్య భారీగా ఉండేది.మండలంలోని భక్తులతో పాటు కొయ్యలగూడెం, దేవరపల్లి, తాళ్లపూడి, పోలవరం మండలాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి వచ్చి అమ్మవారిని దర్శించుకునేవారు. ఆలయం వెనుక భాగంలో ఉన్న పాప చెరువు తీరంలో అధిక విస్తీర్ణంలో తుమ్మ తదితర చెట్లు ఉండేవి. సుమారు పదిహేను సంవత్సరాలు క్రితం సుదూర ప్రాంతాల నుండి ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లు వంటి వాహనాలపై భక్తులు గూడు ఏర్పాటు చేసుకొని ఈ ఆలయానికి కుటుంబ సమేతంగా వచ్చేవారు. అక్కడ ఉన్న శ్రీ కనకదుర్గమ్మ, పెద్దింట్లమ్మ అమ్మవార్ల



ఆలయాలకు వచ్చి మొక్కు బడులు చెల్లించుకొని ఎంపిక చేసుకున్న ప్రదేశాలకు వెళ్లి ఆహార పదార్థాలను తయారు చేసుకొని మొక్కులు చెల్లించిన మాంసాహారాన్ని అమ్మవార్లకు నైవేద్యంగా పెట్టి ఆరగించేవారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన వివిధ రకాల వస్తువుల, సామాగ్రి దుకాణాలకు వెళ్లి తమకు కావలసినవి కొనుగోలు చేసుకుని సాయంత్రం తిరిగి ఇంటి ముఖం పట్టేవారు. నందిగూడెం దొండపూడి, గోపాలపురం, కొయ్యలగూడెం గ్రామాలకు మధ్యలో ఉంది. ఇది మారుమూల కు గ్రామం కావడంతో అక్కడ ప్రజలకు కావలసిన వస్తువులు సౌకర్యాలు సరిగా ఉండేవి కావు. అక్కడికి వచ్చి భక్తులు ఆలయ పరిసరాల్లో లభించే వస్తువులను కొనుగోలు చేసుకోవడంతో పాటు రాత్రి సమయాల్లో అక్కడ ఏర్పాటు చేసే సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించేవారు. ఈ సాంస్కృతిక కార్యక్రమాలకు చుట్టుప్రక్కల గ్రామాల నుండి కాకుండా గిరిజన గ్రామాల నుండి సైతం భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యేవారు. ఈ ఉత్సవాలను పురస్కరించుకొని ఉత్సవ కమిటీ సభ్యులు భక్తుల సౌకర్యార్థం చలువ పందిళ్ళు త్రాగునీటి వసతులు కల్పిస్తున్నారు. గతంలో త్రాగునీరు లేక పాప చెరువు గట్టు క్రింద కాలువద్ద గోతులు తీసుకొని వాటిలో ఊట ఊరిన నీటిని తోడుకుని వెళ్లి అవసరాలకు ఉపయోగించుకునేవారు. రాను రాను ఆలయ పరిసరాల్లో సౌకర్యాలు ఏర్పాటు చేయడంలో కమిటీ సభ్యులు నిమగ్నమయ్యారు. అక్కడ చేతి పంపు ఏర్పాటు చేయడంతో ప్రస్తుతం అది ప్రజల దాహార్తిని అవసరాలను తీరుస్తున్నది. ఐదు రోజులపాటు జరిగే ఈ ఉత్సవాలు ఒక ప్రత్యేకతను సంతరించుకుంటాయి. అందుకే భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి అమ్మవార్లను దర్శించుకుంటారు.

## పామాయిల్ సాగు చేస్తున్న కౌలు రైతులకు కార్డులు ఇవ్వాలని కోరుతున్నారు



**అక్షరవిజేత,. చింతలపూడి:**

పామాయిల్ సాగు చేస్తున్న కౌలు రైతులను గుర్తించి కౌలు గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి జమలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈరోజు ఎర్రగుంటపల్లి గ్రామంలోని రాధా గార్డెన్స్ నందు పామాయిల్ కౌలు రైతుల సమావేశం కుప్పాల సురేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జమలయ్య మాట్లాడుతూ పామాయిల్ సాగులో 90 శాతం మంది కౌలు రైతులు ఉన్నారని వీరిని గుర్తించి వీరికి కవులుగుర్తింపు కార్డులు ఇవ్వాలని వీరికి అన్నదాత సుఖీభవ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం ఇస్తానన్నా 20వేల రూపాయల పెట్టుబడి సాయం అందించాలని వీరికి హామీలేని పంట రుణం బ్యాంకులో నుంచి 2 లక్షల రూపాయలు పంటరుణం ఇప్పించాలని ప్రభుత్వ సబ్సిడీలు సంక్షేమ పథకాలు వీరికి ఇవ్వాలని వీరుపండించిన పంటను కంపెనీకి అమ్మగా వారంరోజులు తర్వాత కంపెనీ డబ్బులు ఎకౌంట్లో జమ చేస్తుందని దీని వలన ఇబ్బంది పడుతున్న కవులు రైతులు దళారులను ఆశ్రయించి టన్నుకు 500 తగ్గించి అమ్ముకుంటున్నారని దీనివలన కవులు రైతులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని కాబట్టి కౌలు రైతులు అమ్మిన వెంటనే కంపెనీ వారు వారి అకౌంట్లో డబ్బులు జమ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి దంతా కృష్ణ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పుల్లూరి సోమశేఖర్ సిపిఐ మండల కార్యదర్శి కంచర్ల గురవయ్య పామాయిల్ రైతులు జంగారామచంద్ర రెడ్డి కనమధ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మా ఊరి సత్యనారాయణ రెడ్డి కుప్పాల రామాంజనేయులు దేశి రెడ్డి చంటి చోటు సీను ఉమ్మడి రాజారావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం




**గోపాలపురం అక్షర విజేత,**

మండలంలోని కరకపాడు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం నేటి నుండి జరగనుంది. గ్రామస్తులు భక్తుల సహకారంతో ఏర్పాటు చేసిన శ్రీ మహాగణపతి, జాంబవంతుడు విగ్రహాలతో పాటు 21 అడుగుల భారీ శ్రీ అభయాంజనేయ స్వామి వారి విగ్రహాన్ని బుధవారం ఉదయం 10 గంటల 42



నిమిషాలకు ప్రతిష్టించనున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఈనెల 10వ తేదీ నుండి 15వ తేదీ వరకు ఈ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి సంబంధించిన పూజా కార్యక్రమాలు, హెూమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. సోమవారం ఉదయం గణపతి పూజ, హెూమ శాల ప్రవేశం, తదితర క్రతువులు వేద పండితుల ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు గ్రామ మాజీ సర్పంచ్ ఆకుల సుబ్రహ్మణ్యం తెలిపారు. గ్రామస్తుల సహాయ సహకారాలతో జరుగుతున్న ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఆలయ కమిటీ కోరారు.

## పబ్లిక్ గ్రీవెన్స్ పరిష్కార వేదిక అందరూ ఉపయోగించుకోవాలి



**అక్షరవిజేత,.ఏలూరు:**

పబ్లిక్ గ్రీవెన్స్ పరిష్కార వేదిక ( పి జి ఆర్ ఎస్) ను నేడు ప్రజా ఫిర్యాదుల స్వీకరణ "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ను ఏలూరు పోలీస్ ప్రధాన కార్యాలయం లో, పోలీస్ స్టేషన్, సర్కిల్ ఆఫీసు మరియు సబ్ డివిజనల్ స్థాయిలో అమలు అని ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ తెలిపారు.ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (%గా+=ా%) ను ఈ సోమవారం నుండి నిర్వహిస్తున్నట్లు,కావున ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ ప్రకటనలో తెలియజేసారు.

## పదవ తరగతి విద్యార్థులకు ఉచితంగా ఎగ్జామినేషన్ కిట్లు పంపిణీ సురేష్ పట్నాయక్

**అక్షరవిజేత ,కొయ్యూరు :**

డౌనూరు,మూలపేట'గదపాలెం, చిట్టిబాబు పంచాయతీలలో 10వ తరగతి పరీక్షలకు హాజరు కాబోతున్న విద్యార్థులకు అవసరమైన స్టేషనరీ ఆదివారం నుండి ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు సురేష్ పట్నాయక్ ప్రకటన ద్వారా తెలియజేశారు. అవసరం అనుకున్న పదో తరగతి విద్యార్థులు కింది 8499946209 ఫోన్ నెంబర్ కు ఫోన్ చేసి కావలసిన స్టేషనరీ పొందవలసిందిగా ప్రకటన ద్వారా కోరారు.



# భీమోలులో దానయ్య తండ్రి గోగులమ్మల ఉత్సవాలు





**గోపాలపురం అక్షర విజేత,**

మండలంలోని భీమోలు గ్రామ శివారులో వెలసిన శ్రీ దానయ్య, గోగులమ్మ అమ్మవార్ల ఆలయ మహోత్సవాలు సోమవారం జరగనున్నాయి. గత 8 దశాబ్దాల కిందట అక్కడ ఉన్న చింత చెట్టు కింద అమ్మవారు ఉద్భవించినట్లు గ్రామస్తులు చెబుతున్నారు. గ్రామ మునసబు అక్కడ అమ్మవారి ఆలయాన్ని నిర్మించగా గ్రామానికి చెందిన మరొక ప్రముఖుడు అమ్మవారి విగ్రహాన్ని ఏర్పాటు చేసినట్లు గ్రామస్తులు చెబుతున్నారు. అక్కడ ఉన్న చింత చెట్టును నరికి వేయడంతో ఈ ఆలయాన్ని నిర్మించారని ఆస్థానంలో మరొక చింతచెట్టు పెరిగి పెద్దదైందని దాని వయస్సు ఇప్పుడు 50 సంవత్సరాల వరకు ఉంటుందని అన్నారు. ప్రతి ఏటా శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఉత్సవాల రోజు ఈ ఆలయంలో వార్షిక మహోత్సవం నిర్వహించి దానయ్య గోగులమ్మ అమ్మవారి లకు ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరిస్తారన్నారు. ఉత్సవాల సందర్భంగా ఆలయాన్ని కి రంగులు వేసి విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఆలయ ప్రాంగణంలో పందులు వేశారు. ఉత్సవాలను పురస్కరించుకుని భారీ అన్న సమారాధన కార్యక్రమం సైతం నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు ఉత్సవ కమిటీ సభ్యులైన గంధ్రోతు మురళీకృష్ణ, గంట్రోతు వీర వెంకట సూర్యనారాయణ, నరాలచెట్టి సత్యనారాయణ, పిల్లి బోయిన శ్రీను, కొండ బోయిన లక్ష్మణరావు, నరాల చెట్టి రంగయ్య, కొండబోయిన మణిలు తెలిపారు.